పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# నదినుండి వచ్చిన రాకుమారుడు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2014 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

ఐగుప్తుదేశాన్ని కరవునుండి అద్భుతంగా
కాపాడిన యోసేపు చనిపోయాడు.
ఐగుప్తీయులు కూడా యోసేపు
కొరకు దుఃఖించారు. హెబ్రీయులను
కరవునుండి కాపాడుటకు

దేవుడు యోసేపును
వాడుకున్నాడు. గొప్ప
జ్ఞానవంతుడైన
నాయకుడు
యోసేపు
చనిపోయాడు.



మూడు వందల సంవత్సరములు గడచిన తరువాత హెబ్రీయులు ఒక గొప్ప జనాంగముగా విస్తరించారు.



ఐగుప్తుకు రాజుగా వచ్చిన క్రొత్త ఫరో హెబ్రీయులు మనకు విరోధముగా
శత్రువులతో చేరి యుద్ధము చేయుదురేమోయని భయపడి
హెబ్రీయులనందరిని బానిసలుగా చేసుకొన్నాడు.



ఫరో హెబ్రీయులతో చాలా క్రూరంగా వ్యవహరించాడు. తన కొరకు గొప్ప పట్టణములను కట్టవలసిందిగా వారిచేత బలవంతపు దాస్యము చేయించాడు. ఐగుప్తీయులు వారిని శ్రమ పెట్టినకొలది హెబ్రీయులు మరియెక్కువగా విస్తరించారు.



ఒకరోజున రాజు “హెబ్రీయులలో పుట్టిన ప్రతి కుమారుని నైలు నదిలో పారవేయుడి” అని ఒక  భయంకరమైన ఆజ్ఞను జారీ చేశాడు. దుష్టుడైన ఐగుప్తురాజు  హెబ్రీయులు విస్తరింపకుండునట్లు పసిపిల్లలను కూడా చంపమని ఆజ్ఞ జారీ చేశాడు.



“ఇప్పుడు మనం ఏంచేద్దాం?” అని ఒక హెబ్రీ కుటుంబసభ్యులు మాట్లాడుకుంటున్నారు. రాజాజ్ఞకు భయపడి తమ బిడ్డను ఒక జమ్ముపెట్టెలో ఉంచి దానికి జిగటమన్నును, కీలును పూసి నది ఒడ్డున ఉంచారు.



ఆ జమ్ముపెట్టె ఆ చిన్నపిల్లవాడిని మోసుకుంటూ మెల్లగా నీటిలో వెళ్తూ ఉంది.
ఆ పెట్టెలో ఉన్న పిల్లవాడికి ఏం జరగబోతోంది?



ఆ పిల్లవాని అక్క వానికి ఏమి సంభవిస్తుందో అని కొంత దూరంలో నిలబడి జాగ్రత్తగా గమనిస్తూఉన్నది.





అనుకోకుండ ఫరో కుమార్తె తన పనికత్తెలతో కలిసి స్నానము చేయుటకై ఆ నది ఏటికి వచ్చింది. ఇప్పుడు ఆ పెట్టెను దాచే అవకాశం ఏమాత్రం లేదు.

“అక్కడ పొదలలో ఒక పెట్టె ఉంది, అందులో ఏముందో చూడండి” అని తన పనికత్తెలతో అంది. వారు ఆ పెట్టెను తెరచి చూచినప్పుడు ఏడ్చుచున్న ఒక పిల్లవాడిని కనుగొన్నారు. “వీడు హెబ్రీయుల పిల్లలలో ఒకడు అని ఫరో కుమార్తె అంది.



“నీవు ఎంత అందంగా ఉన్నావు” అని అంది పిల్లవాడి అందాన్ని చూసిన ఫరో కుమార్తె. బహుశా ఆమె పిల్లవాడిని ఎత్తుకొని లాలించి ఉండవచ్చు.



దేవుడు ఖచ్చితంగా ఆ పిల్లవాడి అక్కకు మంచి జ్ఞానం ఇచ్చిఉండాలి. కనుకనే అతని అక్క వెంటనే ఫరో కుమార్తె వద్దకు వెళ్ళి ఈ పిల్లవాడిని పెంచుటకు నేను వెళ్ళి హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని తీసుకొనిరానా? అని అన్నది. అందుకు ఫరో కుమార్తె అంగీకరించి- నీవు వెళ్ళి తీసుకొనిరా అని అన్నది. ఎవరిని దాదిగా తెచ్చుటకు ఆ అమ్మాయి పరిగెత్తుకుపోయిందని మీరనుకుంటున్నారు?



“అమ్మా! త్వరగా రా! అని ఆ అమ్మాయి తల్లిని త్వరపెట్టింది.” బహుశా జరిగిన
విషయాలన్నింటిని వివరించుటకు సమయం లేదేమో. వారు ఇద్దరూ
త్వరగా ఫరో కుమార్తె
యొద్దకు వచ్చారు.



నది దగ్గర ఫరో కుమార్తె పిల్లవాడిని ఎత్తుకొని ఉంది. నాకొరకు వీడిని పెంచు, నేను నీకు జీతమిస్తాను అనిచెప్పి అతనికి మోషే అని పేరు పెట్టింది. మోషే అనగా నీటినుండి తీయబడినవాడని అర్థం.



ఈ విధంగా మోషే తిరిగి తన తల్లిదండ్రుల వద్దకు చేరాడు. వారు మోషేకు దేవుని మరియు దేవుని ప్రజలను ప్రేమించడం నేర్పించారు. త్వరలో మోషే ఫరో రాజమందిరములో నివసించబోతున్నాడు. మోషే ప్రాణాన్ని కాపాడిన దేవుడు మోషే కొరకు గొప్ప ప్రణాళికను కలిగియున్నాడు.



నదినుండి వచ్చిన రాకుమారుడు

ఈ కథను మనము బైబిలులో

నిర్గమకాండము 2వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.